

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా

సోమవారం 15 జూన్ 2026 | పేజీలు : 8




## నేటి నుంచే పాఠశాలలు ప్రారంభం

జగిత్యాల ఆర్ సి జూన్ 14(విజన్ ఆంధ్ర )

రేపటి నుంచే పాఠశాలలు జూన్ 15 నుండి 2026-27 విద్యాసంవత్సరానికి రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్నాయి. విద్యార్థులకు రవాణా ఇబ్బందులు లేకుండా అన్ని రూట్లలో తగినన్ని స్కూల్ బస్సులు నడపాలని టీజీఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై.నాగిరెడ్డి ఆదేశించారు. ఈ విద్యాసంవత్సరంలో 227 పనిదినాలు ఉన్నాయి. గ్రామీణ విద్యార్థుల టైమింగ్స్‌కు అనుగుణంగా బస్సులు నడపాలని, పాత రూట్లను పునరుద్ధరించాలని, సమయపాలన పాటించాలని, అవసరమైతే అదనపు ట్రిప్పులు నడపాలని సూచించారు

## అవెన్నో...?

8




## చారిట్రబుల్ ట్రస్టులు

### సేవ పేరుతో దందా సన్మానాల పేరుతో వసూళ్లు

### నమ్మకంగా మోసం చేస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలంటున్న డివిజన్ ప్రజలు

మెట్ పల్లి జూన్ 14 (విజన్ ఆంధ్ర):



4

## గామాల్లో బెల్ట్ షాపుల దందా



## 18న కరీంనగర్ జిల్లాలో కవిత పర్యటన

7

## ప్రజా సంక్షేమ పాలనలో విజయవంతం

### విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, జూన్ 14 (విజన్ ఆంధ్ర బ్యూరో )

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం సమర్థవంతంగా పనిచేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో నిర్వహించిన పట్టణ ఇందిరమ్మ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించిన ఆది శ్రీనివాస్, ప్రజా ప్రభుత్వంపై కావాలనే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అనేక హామీలు నెరవేరలేదని, అందుకే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించారని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించడం ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న విమర్శలను ప్రజలు ఇప్పటికే తిరస్కరించారని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలపై ఇతర రాష్ట్రాలు కూడా ఆసక్తి చూపుతున్నాయని, కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాల ముఖ్య మంత్రులు సైతం ఈ కార్యక్రమాలను అభి నందిస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి పథకం ప్రయోజనాలు అందేలా ఇందిరమ్మ కమిటీ సభ్యులు చొరవ చూపాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని ఆరోపించిన ఆయన, ప్రస్తుత ప్రభుత్వం పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రజా ప్రభుత్వంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు



## •వేములవాడ పట్టణంలో
## •పట్టణ ఇందిరమ్మ కమిటీ సమావేశం

### హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..

### కేటీఆర్ పై వేములవాడ ఎమ్మెల్యే, విప్ అది శ్రీనివాస్ ఫైర్..

వేములవాడ టౌన్ జూన్ 14 ( విజన్ ఆంధ్ర )
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పాటు పడుతుంది.ఫస్ట్ హాఫ్ లో ఫెయిల్ అయ్యింది ప్రతిక్ష బిఆర్ఎస్ కావాలని కేటీఆర్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు.పది సంవత్సరాలలో కేసీఆర్ ప్రభుత్వం ఫెయిల్ అయ్యింది.ప్రజలు అందుకే కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్టారు.ప్రజా ప్రభుత్వంలో ఏ ఎన్నిక జరిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు.బీజేపీ బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన రీతిలో ఇప్పటికే బుద్ధి చెప్పారు.మొదటి ఆఫ్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం బ్రహ్మాండంగా సక్సెస్ అయ్యింది.ప్రతిపక్షాలు పూర్తిగా విఫలం చెందాయి.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం.
ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ కమిటి సభ్యులు ఇందిరమ్మ ఇళ్లు అందజేయాలి..గత హాయంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని మోసం చేశారు.బీజేపీ బిఆర్ఎస్ చేసే కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలి.ప్రజా ప్రభుత్వం దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్గా నిలుస్తుంది.కేరళ, తమిళనాడు ముఖ్యమంత్రులు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసున్న పథకాలే దానికి నిదర్శనం

--------------

## డాగ్స్ స్క్వాడ్‌తో పోలీసుల విస్తృత తనిఖీలు



కథలాపూర్, జూన్ 14 (విజన్ ఆంధ్ర):
మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, మెట్పల్లి డీఎస్పీ రాములు పర్యవేక్షణలో, కోరుట్ల సీఐ ఆధ్వర్యంలో డాగ్స్ స్క్వాడ్‌తో కలిసి విస్తృత తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని కిరాణా దుకాణాలు, పాన్ షాపులు, హోటళ్లు, బస్టాండ్ పరిసర ప్రాంతాలను జాగిలాల సహాయంతో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు మరియు వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై రవి కిరణ్ మాట్లాడుతూ, మండలంలోని కిరాణా దుకాణాలు, పాన్ షాపుల్లో ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలను విక్రయించినట్లు గుర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా నివారించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రజలు కూడా మాదకద్రవ్యాల విక్రయాలు లేదా అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

### మోదీ 12 ఏళ్ల సుపరిపాలనకు గుర్తుగా

# స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమం




### భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు

జగిత్యాల ఆర్ సి జూన్ 14(విజన్ ఆంధ్ర )
ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ 12 ఏళ్ల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని 22 వార్డులోనీ ావీ శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికల)లో "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా చెత్తని ఉడ్చి , పిచ్చి మొక్కలు తొలగించి గచ్చు నీ కడిగి తరగతి గదులను శుభ్రపరిచారు. స్వచ్ఛత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిశుభ్రమైన పాఠశాలలు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పునాది అని కౌన్సిలర్ అరవ లక్ష్మి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలను రక్షించుకునే భాద్యతలు మన పైనే ఉంది అని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుంది అని ఎక్కువ మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని నాయకులు పిలుపునిచ్చారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన స్వచ్ఛ భారత్ అభియాన్ దేశవ్యాప్తంగా పరిశుభ్రతపై విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందని, ఆ స్ఫూర్తితోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే పరిశుభ్రతను అలవర్చుకుంటే భవిష్యత్తులో సమాజం మరింత ఆరోగ్యవంతంగా, అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భారత్ సురక్ష సమితి సభ్యులు రాష్ట్ర ఉపాధ్యక్షులు ాజూ రాజు, కౌన్సిలర్ అరవ లక్ష్మి , చిట్ల గంగాధర్, వేముల దేవరజం, బొందుకురి శ్రీనివాస్, వీరన్న, కొత్తకొండ బాలన్న ఇల్లెందులో పురుషోత్తం, శ్రీనివాస్, రాజు , గంగారాం తదితరులు పాల్గొన్నారు

---------------

# అంబేద్కర్ స్మరణ కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్ట్

## • మల్యాల సతీష్ కుమార్



జగిత్యాల, ఆర్ సి జూన్ 14,(విజన్ ఆంధ్ర )
జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, డిక్కీ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహించే అంబేద్కర్ స్మరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మెట్రో ఉదయం జిల్లా స్టాఫ్ రిపోర్టర్, సిఎంపి న్యూస్ ఛానెల్ అధినేత మల్యాల సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ ..దేశంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ జీవితాంతం పోరాడారని పేర్కొన్నారు. అంబేద్కర్ త్యాగాలు, రాజ్యాంగ రూపాకల్పనలో అంబేద్కర్ పాత్ర చారిత్రాత్మకమని ,సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందాలని, బహుజనులు రాజ్యాంగం పట్ల అవగాహన పెంపొందించుకుంటూ సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువత అంబేద్కర్ ఆలోచనలను అధ్యయనం చేసి సమాజాభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు.లిడిక్కీ జిల్లా కో-ఆర్డినేటర్ నల్ల శ్యామ్ మాట్లాడుతూ సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం వంటి విలువలను దేశ ప్రజలకు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటేందుకు ప్రతి ఆదివారం ఈ స్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అంబేద్కర్ ఆశయాల సాధనకు విద్య, చైతన్యం, సామాజిక ఐక్యత అవసరమని, యువత ఆయన బాటలో నడిచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మరియు పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,మట్టిపూలు పత్రిక సంపాదకులు తక్కళ్ళ దేవయ్య, తెలంగాణ శక్తి ఎడిటర్ ఆనంతుల కాంతారావు, మాల మహానాడు అఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్, బిఎస్పి జిల్లా అధ్యక్షులు బొల్లంపల్లి సంపత్ కుమార్, దళిత క్రిస్టియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముద్దమళ్ళ ఆనంద్ ప్రవీణ్ కుమార్, 16వ వార్డు కౌన్సిలర్ దుమాల రాజ్ కుమార్, బొల్లం ప్రభాకర్, రుద్ర మనోహర్, సుంకరిపల్లి అశోక్, సిరికొండ మాజీ సర్పంచ్ దాసరి లచ్చయ్య, దమ్మ నర్సయ్య,న్యాయవాది రాగం రమేష్, దాసరి శ్రీనివాస్, దాసరి హరి,దాసరి రమేష్, తదితర అంబేద్కర్ వాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# పెద్దపల్లిలో కొత్త పోలీస్ స్టేషన్లు



## ప్రతిపాదిత స్థలాలను పరిశీలించిన ప్రభుత్వ విప్, కలెక్టర్, సీపీ

### ప్రజల చెంతకే పోలీస్ సేవలు, భద్రత మరింత పటిష్టం

### పెద్దపల్లిలో మహిళా, రూరల్ స్టేషన్ల ఏర్పాటుకు కసరత్తు

పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూన్ 14 (విజన్ ఆంధ్ర):
పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో ప్రజలకు మరింత వేగంగా, మెరుగైన రీతిలో రక్షణ సేవలు అందించడమే ధ్యేయంగా ఏర్పాటు చేయ తలపెట్టిన నూతన పోలీస్ స్టేషన్ల నమూనా భవన నిర్మాణాల ప్రతిపాదిత స్థలాలను ఆదివారం నాడు ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. ఈ ఉన్నత స్థాయి పరిశీలన పర్యటనలో ప్రభుత్వ విప్‌తో పాటు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ సంయుక్తంగా పాల్గొని అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఇందులో భాగంగా ఎలిగేడు మండల కేంద్రంలో కొత్తగా నిర్మించనున్న నూతన పోలీస్ స్టేషన్ స్థలంతో పాటు, పెద్దకల్వల పరిధిలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమీపంలో ప్రతిపాదించిన స్థలాన్ని, అలాగే పెద్దపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ఏర్పాటు చేయబోయే మహిళా పోలీస్ స్టేషన్ స్థలాన్ని, బంధంపల్లి గ్రామంలో రానున్న పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ నిర్మాణ ప్రాంతాలను వారు క్షుణ్ణంగా పరిశీలించి భౌగోళిక అనుకూలతలను అంచనా వేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ... సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల ఆస్తిపాస్తుల రక్షణకు పోలీసు యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని, అందుకోసమే మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఈ నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని స్పష్టం చేశారు. ఆధునిక కాలంలో పెరుగుతున్న జనాభా, అవసరాలకు అనుగుణంగా పోలీస్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే ప్రభుత్వ ప్రధాన సంకల్పమని, శాంతిభద్రతలను కాపాడడంలో ఇవి అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఈ భవనాల నిర్మాణానికి ఎటువంటి ఆటంకాలు కలగకుండా, ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా అత్యంత అనువైన స్థలాల ఎంపికపై పూర్తి సమాచారంతో



కూడిన సమగ్ర నివేదికను సోమవారం సాయంత్రం లోపు తమకు సమర్పించాలని సంబంధిత రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులను ఎమ్మెల్యే విజయ రమణారావు గడువు విధిస్తూ ఆదేశించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావులతో పాటు పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య, ఉన్నత స్థాయి పోలీస్ అధికారులు, వివిధ ప్రభుత్వ అనుబంధ విభాగాల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యటనను విజయవంతం చేశారు

-----------

## పేకాట రాయుల్ల అరెస్ట్

కథలాపూర్ జూన్ 14(విజన్ఆంధ్ర)
మండలంలోని తండ్రియాలా గ్రామ శివారులో పేకాట ఆడుతున్న సమాచారంతో అక్కడికి వెల్లి ఎనిమిది మంది వ్యక్తులను పట్టుకొని పంచనామా నిర్వహించగా వారి వద్ద నుండి 41,830/- రూపాయలు మరియు 8 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుఎస్సై రవి కిరణ్ తెలిపారు. మండలంలో ఎక్కడైనా పేకాట ఆడుతున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు

---------

## గాలివాన బీభత్సం విద్యుత్ అంతరాయం



మల్లాపూర్, జూన్ 14 (విజన్ ఆంధ్ర):
మండలంలోని ఆయా గ్రామాలలో ఆదివారం గాలివాన కురిసింది. కాగా వేంపల్లి, వెంకట్రావు పేట గ్రామాలలో గాలి వాన బీభత్సానికి అన్నపు ఎర్రయ్య, ముస్కె గంగరాజు,ముస్కె లక్ష్మి, ముత్యాల లక్ష్మికి సంబందించిన ఇల్లు పూర్తి గా ద పలువురికి చెందిన రేకుల షెడ్లు ఇంటి పైకప్పులు ధంసమయ్యాయి. ఈ సందర్భంగా సుమారు ఒక్కొక్కరికి లక్ష రూపాయల నష్టం వాటిని బాధితులు తెలిపారు. ప్రభుత్వం స్పందించే ఆదుకోవాలని వారు కోరారు

---------

## కన్నీటి సుడిగుండంలో గల్ఫ్ కుటుంబాలు

# పెద్ద కొడుకై అండగా నిలిచిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





మల్యాల, జూన్ 14 (విజన్ ఆంధ్ర):
రెక్కాడితే గానీ డొక్కాడని స్థితి.. బతుకుదెరువు కోసం గల్ఫ్ బాట పట్టిన ఆ పేద కుటుంబాల్లో దుబాయ్ రోడ్డు ప్రమాదం కోలుకోలేని విషాదాన్ని నింపింది. ఈ కష్టకాలంలో చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఆ కుటుంబాలకు ఒక పెద్ద కొడుకులా అన్నీ తానై నిలిచారు. బాధిత కుటుంబాలను స్వయంగా పరామర్శించి, మనోధైర్యాన్ని ఇస్తూ తక్షణ ఆర్థిక సాయం అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు.

### తక్కలపల్లిలో కన్నీటి పరామర్శ -

### - రూ.20 వేల ఆర్థిక సాయం:

మల్యాల మండలం తక్కలపల్లి గ్రామానికి చెందిన గోల్లపెల్లి తిరుపతి గౌడ్ ఇటీవల దుబాయ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఆయన పార్థివ దేహం సోమవారం స్వగ్రామానికి రానున్న నేపథ్యంలో.. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తిరుపతి గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదారుస్తూ.. తక్షణ సహాయం కింద రూ. 20,000/- (ఇరవై వేల రూపాయలు) నగదును అందజేశారు.

### హాస్పిటల్‌లో ఉన్న సయ్యద్ కుటుంబానికి ఆసరా:

అదేవిధంగా, దుబాయ్‌లోని రషీద్ ఆసుపత్రిలో ప్రమాద గాయాలతో చికిత్స పొందుతున్న ముత్యంపేట గ్రామానికి చెందిన మహమ్మద్ సయ్యద్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. సయ్యద్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యంగా ఉండాలని కోరారు. ఆ కుటుంబానికి కూడా రూ. 20,000/- (ఇరవై వేల రూపాయలు) ఆర్థిక సాయాన్ని అందించి ఆదుకున్నారు.

### ప్రభుత్వం తరపున అండగా ఉంటాం:

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గల్ఫ్ దేశాల్లో ప్రమాదాల బారిన పడి ఇబ్బందులు పడుతున్న కార్మికులను, వారి కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనే భరోసా ఇచ్చారు.

### తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, నాయకులు:

ఈ పరామర్శ కార్యక్రమంలో మల్యాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కరీంనగర్ జిల్లా యువజన అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్, గుడిపేట, నూకపల్లి, ముత్యంపేట, సర్వాపూర్ గ్రామాలకు చెందిన సర్పంచులు, నాయకులు ఇట్టిరెడ్డి అంజిరెడ్డి, మిలిటరీ శ్రీనివాస్, దారం ఆదిరెడ్డి, జంగిలి హనుమంతు, కందరి ముత్యం రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సుల్తాన్ లచ్చన్న, రంగు తిరుపతి, మనోహర్ రెడ్డి, మరాఠీ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో బెల్ట్ షాపుల దందా

- అధిక ధరలకు మద్యం విక్రయాలు
- ఎక్కువ పాఠశాలల సమీపంలోనే వ్యాపారం
- బడి పిల్లలు వచ్చిపోయే దారిలో బైకుల మోత

కథలాపూర్ జూన్ 14(విజన్ ఆంధ్ర)

మండలం లోని వివిధ గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపుల దందా, ఊరికి 5 నుంచి 10 బెల్ట్ షాపులు పెరుగుతూ ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అన్ని గ్రామాల్లో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల సమీపంలోనే ఈ దుకాణాలు కొనసాగడం వల్ల విద్యార్థులపై ప్రతికూల ప్రభావం పడుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే రూ.10 నుంచి రూ.50 వరకు కూలింగ్ పేరిట అదనంగా వసూలు చేస్తున్నారని వినియోగదారులు చెబుతున్నారు. గ్రామాల్లో సాయంత్రం వేళల్లో యువత, కూలీలు బెల్ట్ షాపుల వద్ద గుమిగూడడంతో శాంతిభద్రతలకు భంగం కలుగుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. మద్యం సేవించి రోడ్లపై గొడవలు, కుటుంబ కలహాలు పెరుగుతున్నాయని మహిళలు



ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పాఠశాలల సమీపంలో బెల్ట్ షాపులు ఉండటం వల్ల విద్యార్థులకు చెడు సందేశం వెళ్తోందని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. మద్యం సీసాలు, ప్లాస్టిక్ గ్లాసులు పాఠశాల పరిసరాల్లో కనిపించడం వల్ల పరిశుభ్రత కూడా దెబ్బతింటోందని చెబుతున్నారు.గ్రామస్తులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ కొన్నిచోట్ల పరిస్థితి మారడం లేదని ఆరోపిస్తున్నారు. అక్రమ బెల్ట్ షాపులపై ప్రత్యేక దృష్టి సారించి, గ్రామాల్లో,పాఠశాలల సమీపంలో నడుస్తున్న మద్యం విక్రయ కేంద్రాలను వెంటనే మూసివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామాల్లో ప్లాస్టిక్ భూతాన్ని తరిమేసినట్టుగా బెల్ట్ షాపులని కూడా నిషేధించాలని ప్రజలు కోరుతున్నారు.గత ప్రభుత్వం గ్రామాల్లో బెల్ట్ షాపులు కొనసాగకూడ చర్యలు తీసుకుంటే, ఈ ప్రభుత్వం బెల్ట్ షాపులకు ప్రోత్సహిస్తున్నట్లు కనబడుతుంది.విద్యాధికారు కూడా ఏమిపట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఉన్నతాధికారులు స్పందించి అక్రమ బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు



## మత సామరస్యానికి నిదర్శనం..

### కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఏలూరు మేయర్ భర్త ముజ్బుర్ రహమాన్

మల్యాల, జూన్ 14 (విజన్ ఆంధ్ర):

జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానాన్ని ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు భర్త ముజ్బుర్ రహమాన్ (ఏలూరు పెద్ద బాబు) దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు.స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ముజ్బుర్ రహమాన్ అంజన్న స్వామి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ ముఖ్య అర్చకులు చింటు స్వామి వేద మంత్రాలతో ఆశీర్వచనం అందించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు.ముస్లిం మతస్తుడిగా కొండగట్టు అంజన్న స్వామివారిని దర్శించుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఇలాంటి సందర్భాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని భక్తులు అభిప్రాయపడ్డారు. కొండగట్టు క్షేత్రం అన్ని వర్గాల ప్రజలను ఆకర్షిస్తూ ఆధ్యాత్మిక కేంద్రంగా వెలుగొందుతోందని పేర్కొన్నారు.

# తక్కలపల్లిలో కన్నీటి పరామర్శ



### - రూ.20 వేల ఆర్థిక సాయం:

మల్యాల మండలం తక్కలపల్లి గ్రామానికి చెందిన గోళ్లపెల్లి తిరుపతి గౌడ్ ఇటీవల దుబాయ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఆయన పార్థివ దేహం సోమవారం స్వగ్రామానికి రానున్న నేపథ్యంలో.. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తిరుపతి గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదారుస్తూ.. తక్షణ సహాయం కింద రూ. 20,000/- (ఇరవై వేల రూపాయలు) నగదును అందజేశారు.

**హాస్పిటల్‌లో ఉన్న సయ్యద్ కుటుంబానికి ఆసరా:**

అదేవిధంగా, దుబాయ్‌లోని రషీద్ ఆసుపత్రిలో ప్రమాద గాయాలతో చికిత్స పొందుతున్న ముత్యంపేట గ్రామానికి చెందిన మహమ్మద్ సయ్యద్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. సయ్యద్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యంగా ఉండాలని కోరారు. ఆ కుటుంబానికి కూడా రూ. 20,000/- (ఇరవై వేల రూపాయలు) ఆర్థిక సాయాన్ని అందించి ఆదుకున్నారు.

**ప్రభుత్వం తరపున అండగా ఉంటాం: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గల్ఫ్ దేశాల్లో ప్రమాదాల బారిన పడి ఇబ్బందులు పడుతున్న కార్మికులను, వారి కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనే భరోసా ఇచ్చారు.

### తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, నాయకులు:

ఈ పరామర్శ కార్యక్రమంలో మల్యాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కరీంనగర్ జిల్లా యువజన అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్, గుడిపేట, నూకపల్లి, ముత్యంపేట, సర్వాపూర్ గ్రామాలకు చెందిన సర్పంచులు, నాయకులు ఇట్టిరెడ్డి అంజిరెడ్డి, మిలిటరీ శ్రీనివాస్, దారం ఆదిరెడ్డి, జంగిలి హనుమంతు, కందరి ముత్యం రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సుల్తాన్ లచ్చన్న, రంగు తిరుపతి, మనోహర్ రెడ్డి, మరాఠీ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు





## సీనియర్ నాయకులు గూడూరు మధును పరామర్శించిన చల్మెడ


వేములవాడ టౌన్ జూన్ 14 (విజన్ ఆంధ్ర )

వేములవాడ పట్టణానికి చెందిన 25వ వార్డు సీనియర్ నాయకులు గూడూరు మధు ఇటీవల అనారోగ్యానికి గురికాగా వారిని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట సీనియర్ నాయకులు ఉన్నారు

------------

నాంపల్లి గుట్ట ఆలయంలో

# ప్రత్యేక పారిశుధ్య చర్యలు





### భక్తులకు పరిశుభ్రమైన దర్శన వాతావరణం కల్పించేందుకు దేవస్థానం చర్యలు

వేములవాడ, జూన్ 14 (విజన్ ఆంధ్ర బ్యూరో):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం దత్తత ఆలయమైన నాంపల్లి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పారిశుధ్య కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించారు. భక్తులకు పరిశుభ్రమైన, ఆధ్యాత్మిక వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఆలయ పరిసరాల్లో ప్రత్యేక శుభ్రత చర్యలు చేపట్టారు.దేవస్థానం ఈవో ఎల్. రమాదేవి ఆదేశాల మేరకు ఆలయ ప్రాంగణం, ప్రధాన దర్శన మార్గాలు, మెట్ల దారి, క్యూ లైన్లు, మండపాలు, భక్తుల విశ్రాంతి కేంద్రాలు, తాగునీటి ప్రాంతాల్లో శుభ్రత పనులు నిర్వహించారు. వేసవి సెలవుల ముగింపు నేపథ్యంలో భక్తుల రద్దీ పెరుగుతున్నందున పరిశుభ్రతకు మరింత ప్రాధాన్యత ఇచ్చారు.ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ సానిటేషన్ సిబ్బందితో కలిసి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. చెత్త సేకరణ, వ్యర్థాల తొలగింపు, మరుగుదొడ్ల నిర్వహణ, ఆలయ పరిసరాల పరిశుభ్రత పనులు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు.ఆలయానికి వచ్చే భక్తులు కూడా పరిశుభ్రత పరిరక్షణలో భాగస్వాములు కావాలని, చెత్తను నిర్దేశిత డస్ట్‌బిన్‌లలో మాత్రమే వేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఆలయ పవిత్రత, పరిశుభ్రతను కాపాడుతూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు దేవస్థానం కట్టుబడి ఉందని పేర్కొన్నారు

-----------------

## పోతుగల్ పాలకేంద్ర అధ్యక్షుడిగా వేన్నమనేని నిమిదవ సారి ఏకగ్రీవ ఎన్నిక



ముస్తాబాద్, జూన్14 (విజన్ ఆంధ్ర)

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన పాలకేంద్రం ఎన్నికల్లో వేన్నమనేని నారాయణరావు ఎనిమిదవ సారి వరుసగా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ పాల ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు ఆయన నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ మరోసారి అధ్యక్ష బాధ్యతలను అప్పగించారు.అదే విధంగా పాలకేంద్రం డైరెక్టర్లుగా రేపాక కిషన్, నిమ్మల అంజయ్య, దొంతినేని మాధవరావు, చెక్కపల్లి ఆంజనేయులు, అన్నమేని రాజు, వంగ దేవయ్య, వెన్నమేని రామచంద్రరావు, అన్నమేని రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా సభ్యులను ఉద్దేశించి మాట్లాడిన వేన్నమనేని నారాయణరావు, తనపై మరోసారి నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్న పాలకేంద్ర సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పాల ఉత్పత్తిదారుల సంక్షేమం, పాలకేంద్ర అభివృద్ధి, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామ పాలకేంద్రం అభివృద్ధికి సభ్యులందరి సహకారంతో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంటామని నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లు పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగియడంతో సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాలకేంద్ర సభ్యులు, పాల ఉత్పత్తిదారులు, గ్రామ పెద్దలు మరియు పాల్గొని నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, డైరెక్టర్లను వార్డు వార్డు సభ్యుడు కారంగుల వెంకట్రావు,మాజీ ఎంపీటీసీపీ పారిపెల్లి శ్రీనివాస్ లు సన్మానించి అభినందించారు.

--------------

## గూడెం గ్రామంలో అతివేగం నివారణకు అవగాహన బోర్డు ఏర్పాటు



జూన్14(విజన్ ఆంధ్ర)ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివారణకు, వాహనదారుల్లో అవగాహన కల్పించేందుకు ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలోని మూలమలుపు వద్ద "అతివేగం ప్రమాదకరం" అనే హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ప్రేరణ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మేడి సురేష్ ఆధ్వర్యం వహించగా, గ్రామ సర్పంచ్ శంకరయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉపసర్పంచ్ నవీన్, మాజీ ఎంపీటీసీలు శ్రీధర్, ఎల్లా గౌడ్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన వారు రోడ్లపై అతివేగంగా ప్రయాణించడం వల్ల అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ముఖ్యంగా గ్రామాల్లోని మూలమలుపులు, ఇరుకైన రహదారుల వద్ద వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.గ్రామ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన ఈ హెచ్చరిక బోర్డు వాహనదారులకు ఉపయోగకరంగా ఉంటుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగమద్రి శోభన్ బాబు, మోహన్, వెంకట్, రంజిత్, వెంకట్రాజం, దండు దేవయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ప్రేరణ స్వచ్ఛంద సంస్థ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

----------



## వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు పట్టించుకోని అధికారులు...

రుద్రంగి,జూన్ 14 (విజన్ ఆంధ్ర):

ఓ పక్క వేసవిలో తాగునీరు అందగా ప్రజలు ఇబ్బంది పడుతుంటే మరోపక్క అధికారుల నిర్లక్ష్యంతో మిషన్ భగీరథ నీరంతా వృధాగా పోతుంది. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రక్కనగల మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు నుండి ప్రతిరోజు నీరు వృధాగా వెళుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు. వేసవికాలం, ఎండ తీవ్రత ఎక్కువ, తాగునీటి సమస్య ఎదురవుతున్న వేళ ఈ సమస్యపై దృష్టి పెట్టి నీటిని సంరక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యం చేయడంతో నీరు వృధాగా పోతూ గ్రామాలలో తాగునీటికి ఇబ్బంది పడుతున్నారని పలువురు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ఎంపీడీవో ,సెక్రెటరీ ఈ సమస్యను త్వరగా పరిష్కరించి నీరు వృధా కాకుండా గ్రామ ప్రజలందరికీ సక్రమంగా నీరు అందేలా చూడాలన్నారు.

----------

# వేములవాడ అభివృద్ధిపై కాంగ్రెస్‌కు చల్మెడా లక్ష్మీనర్సింహారావు సవాల్

**బీఆర్ఎస్ కార్యకర్తల సమ్మేళనం విజయవంతం కావడంతో కాంగ్రెస్‌లో భయం మొదలైందని వ్యాఖ్య**

**ప్రాజెక్టులపై ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శ**

**ప్రెస్‌మీట్ల అభివృద్ధి కాదు... ప్రజల అభివృద్ధి కావాలి**

**ఆలయాలు, రహదారులు, మౌలిక వసతులు... బీఆర్ఎస్ పాలననే నిదర్శనం**



వేములవాడ, జూన్ 14 (విజన్ ఆంధ్ర బ్యూరో):
నిన్న నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమ్మేళనం విజయవంతమైందని, భారీ సంఖ్యలో కార్యకర్తలు హాజరుకావడం కాంగ్రెస్ నాయకుల్లో ఆందోళనకు కారణమైందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.సమ్మేళనం ముగిసిన కొన్ని గంటల్లోనే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రెస్ మీట్ నిర్వహించి విమర్శలు చేయడం ఆయనలోని ఆందోళనను సూచిస్తోందని అన్నారు. ప్రాజెక్టుల అంశంపై మాట్లాడే ముందు పూర్తి అవగాహనతో మాట్లాడాలని సూచించారు.తెలంగాణలో అనేక సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు నీరు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. కలికోట సూరమ్మ ప్రాజెక్టుకు ఇప్పటికీ నీరు అందడం లేదని, రైతుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.మెడిగడ్డ అంశాన్ని రాజకీయాలకు వాడుకోవడం మానేసి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రస్తావించిన అంశాలన్నీ వాస్తవాలేనని పేర్కొన్నారు.వేములవాడ అభివృద్ధి బీఆర్ఎస్ పాలనలోనే జరిగిందని, ఆలయ అభివృద్ధి, రహదారులు, మౌలిక వసతుల కోసం భారీగా నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేశామని తెలిపారు. యాదాద్రి అభివృద్ధిని ఉదాహరణగా తీసుకుని వేములవాడ ఆలయ అభివృద్ధిపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు.బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధి పనులు, డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలు, 30 పడకల ఆసుపత్రి ప్రారంభం వంటి హామీలు ఇంకా అమలుకాలేదని విమర్శించారు. రైతు భరోసా, కౌలు రైతులకు సాయం, యువ వికాసం గ్యారెంటీ, ఉద్యమకారులకు భూముల పంపిణీ వంటి హామీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రైతులు ఎరువుల కొరత, ధాన్యం కొనుగోలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, రుద్రంగి ప్రాంతంలో ఇప్పటికీ ధాన్యం కల్లాల్లోనే నిల్వ ఉందని ఆరోపించారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు సూచించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసిందని విమర్శించే కాంగ్రెస్ నాయకులు, ఆ అప్పులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించాలని కోరారు. మంత్రి పదవుల కోసం రాజకీయాలు కాకుండా వేములవాడకు నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయాలని బీఆర్ఎస్ నేతలు అన్నారు."వేములవాడ అభివృద్ధి బీఆర్ఎస్ హయాంలో జరిగింది... కాంగ్రెస్ పాలనలో మాత్రం ప్రెస్‌మీట్ల అభివృద్ధే కనిపిస్తోంది" అని వారు విమర్శించారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, సీనియర్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, కందుల క్రాంతి కుమార్ కొండ కనుకయ్య, తదితరులు ఉన్నారు.

-------------




## ఇండియన్ ఐకాన్ అవార్డు అందుకున్న జూపక శివమణి

హుజురాబాద్,జూన్ 14,(విజన్ ఆంధ్ర)
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామానికి చెందిన జూపాక శివమణి కి ఇండియన్ ఐకాన్ అవార్డు తెలుగు వెలుగు సాహితీ వేదిక, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక కళా పరిషత్ సంస్థల వ్యవస్థాపకులు పోలోజు రాజ్ కుమార్ పత్రికా రంగంలో యువ జర్నలిస్టుగా సేవలను గుర్తించి ఇండియన్ ఐకాన్ అవార్డుకు ఎంపిక చేసి వరంగల్ లోని ఎన్ జి ఓ ఎస్ భవన్ లో ముఖ్య అతిథిలు మాజీ మంత్రివర్యులు శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, విశ్వకళా విరాట్ బ్రహ్మశ్రీ డా.వంగాల శాంతికృష్ణ ఆచార్య, బతుకమ్మతల్లి గ్రంథకర్త డా.వనపర్తి పద్మావతి, సినీ నిర్మాత, సినీ నటులు అప్పినపల్లి భాస్కరాచార్యులు, శ్రీ జగత్మహామునీశ్వర స్వామి ఆశ్రమ పీఠాధిపతులు బ్రహ్మశ్రీ శ్రీశ్రీశ్రీ బసవత్తుల రాజమౌళీశ్వరస్వామీ చేతుల మీదుగా జూపాక శివమణి కి శాలువాతో సత్కరించి ఇండియన్ ఐకాన్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల వ్యవస్థాపకులు, సామాజికవేత్తలు, కళాకారులు, కవులు, రచయితలు, తదితరులు పాల్గొన్నారు.

-----------

## రుద్రంగి రైతు బిడ్డకు ఐఐటి హైదరాబాద్ లో సీటు

రుద్రంగి, జూన్ 14 ( విజన్ ఆంధ్ర):



మండల కేంద్రానికి చెందిన కామర్స్ అసోసియేట్ ప్రొఫెసర్ మీసాల మల్లారెడ్డి - వీణ దంపతుల పెద్ద కుమారుడు మీసాల సాయి రేవంత్ ఇటీవల నిర్వహించిన జోసా కౌన్సిలింగ్ ద్వారా హైదరాబాదులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సిఎస్ఈ) బ్రాంచ్ లో సీటు సంపాదించాడు. జేఈఈ అడ్వాన్స్ పరీక్ష లో జాతీయస్థాయిలో 1532 ర్యాంక్, ఓబిసి కోటాలో 259 ర్యాంక్ సాధించి ఐఐటి హైదరాబాదులో సీటు సాధించాడు. జేఈఈ మెయిన్స్ పరీక్ష లో 99.913 పర్సంటేజ్ సాధించి పలువురి మన్ననలు పొందాడు. ఇంటర్మీడియట్ ఎంపీసీ లో 989 మార్కులు సాధించాడు. తమ వ్యవసాయ కుటుంబం నుండి సాయి రేవంత్ ఐఐటీ సీట్ సాధించడం పట్ల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాయి రేవంత్ ను రుద్రంగి గ్రామ సర్పంచ్ గండి నారాయణ, ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలకల తిరుపతి, రుద్రంగి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎర్రం గంగ నర్సయ్య, లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, లక్ష్మి, శ్రీనివాస్, రాధ, మమత తదితరులు అభినందించారు

-----------



## మానాలలో మళ్లీ మొదలైన అక్రమ నల్ల మట్టి తవ్వకాలు

**- 7 ట్రాక్టర్లు, 2 జెసిబి ల పట్టివేత ...**

రుద్రంగి, జూన్ 14 (విజన్ ఆంధ్ర):
మండలంలోని మానాల గ్రామంలో అక్రమంగా నల్లమట్టి తరలిస్తున్న 7 ట్రాక్టర్లు, 2 జెసిబిలను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు రుద్రంగి ఎస్సై మోతిరామ్ మీడియా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రుద్రంగి మండలం మానాల గ్రామంలోని కొత్తచెరువులో అక్రమంగా మట్టి తీస్తున్నారన్న సమాచారం రాగా శనివారం అర్ధరాత్రి కొత్త చెరువు ప్రాంతానికి చేరుకొని అక్రమంగా మట్టి తరలిస్తున్న టాక్టర్లు రెండు జెసిబిలను పట్టుకుని అట్టి వాహనాలను సీజ్ చేసి ఓనర్లు, డ్రైవర్ల పైన కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇకపై ఎవరైనా అక్రమంగా మట్టి గానీ, ఇసుక గాని తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

----------



## రాజన్న సేవలో భక్తుల ఉదారత

**1,00,116 అందజేసిన కల్లం రాధిక, రాజారెడ్డి దంపతులు**

వేములవాడ, జూన్ 14 (విజన్ ఆంధ్ర):
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాలకు భక్తులు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు. ఈ క్రమంలో కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం భోగంపాడు గ్రామానికి చెందిన శ్రీమతి కల్లం రాధిక, రాజారెడ్డి దంపతులు ఆలయ అభివృద్ధి నిధికి రూ. 1,00,116 విరాళాన్ని అందజేశారుదాతలు సమర్పించిన విరాళాన్ని దేవస్థానం పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ స్వీకరించి, వారికి ఆలయ తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దంపతులు శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు దాత దంపతులకు వేదాశీర్వచనాలు అందజేసి, శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని సమర్పించి సత్కరించారు. కుటుంబ సభ్యుల శ్రేయస్సు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాభివృద్ధి కోసం వారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో భక్తులు అందించే విరాళాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని దేవస్థానం అధికారులు తెలిపారు. రాజన్న ఆలయంపై భక్తులకు ఉన్న విశ్వాసానికి ఈ విరాళాలు నిదర్శనమని పేర్కొన్నారు

----------

## బస్టాండ్, మార్కెట్‌లో డాగ్ స్క్వాడ్ తనిఖీలు

**అనుమానాస్పద వస్తువుల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి**



గంభీరావుపేట, జూన్ 14 (విజన్ ఆంధ్ర బ్యూరో):
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట బస్టాండ్, మార్కెట్ ప్రాంతాల్లో పోలీసులు భద్రతా చర్యలను ముమ్మరం చేశారు. గంభీరావుపేట ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ బృందం ఆదివారం విస్తృత తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా బస్టాండ్, మార్కెట్ ప్రాంతాలతో పాటు పలు పాన్ షాపులు, రద్దీ ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్ సహాయంతో తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వస్తువులు, వ్యక్తుల కదలికలపై ప్రత్యేకంగా నిఘా పెట్టి పరిశీలించారు.ప్రజల భద్రత దృష్ట్యా చేపట్టిన ఈ తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు గుర్తించలేదని పోలీసులు తెలిపారు. ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై శ్రీకాంత్ సూచించారు.శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు

----------

### వేసవి సెలవుల ముగింపు వేళ

# భీమేశ్వర ఆలయ ప్రాంగణం భక్తజన సంద్రం

**భద్రత పరిశుభ్రత ఏర్పాట్లపై**

**అధికారులకు ఈవో ఆదేశాలు**

**భక్తులకు అందుబాటులో అన్ని సౌకర్యాలు..**

**ఏర్పాట్లను పరిశీలించిన ఈవో రమాదేవి**



వేములవాడ, జూన్ 14 (విజన్ ఆంధ్ర బ్యూరో):
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ భారీగా కనిపించింది. వరుసగా రెండు రోజుల సెలవులు రావడంతో పాటు వేసవి సెలవులు ముగింపు దశకు చేరుకోవడంతో తెలంగాణతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.తెల్లవారుజాము నుంచే ఆలయానికి చేరుకున్న భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తలనీలాల సమర్పణ, కోడెమొక్కులు, రుద్రాభిషేకం, అన్నపూజ, చండీహోమం, నిత్యకళ్యాణం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, ఆకుల పూజ, లింగార్చన తదితర సేవలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దర్శనాల కోసం ఏర్పాటు చేసిన క్యూ లైన్లు భక్తులతో నిండిపోయాయి.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్. రమాదేవి ఆలయంలోని ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉచిత దర్శనం, శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శనం, కోడెమొక్కుల విభాగాల్లో భక్తులకు అందుతున్న సేవలను పరిశీలించి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కోడెలకు అందిస్తున్న పచ్చిగడ్డి, అరటిపండ్ల నాణ్యతను తనిఖీ చేసి సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ఆలయ ప్రాంగణం, క్యూ లైన్లు, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను మరింత మెరుగుపరచాలని సానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు.ప్రసాదాల తయారీ, పంపిణీ విభాగాన్ని కూడా సందర్శించిన ఈవో, లడ్డూ, పులిహోర, సిరా ప్రసాదాల నాణ్యతపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులకు నాణ్యమైన ప్రసాదాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.భద్రతా ఏర్పాట్లపై ఎస్పీఎఫ్ సిబ్బందితో సమావేశమైన ఆమె, ఆలయ ప్రాంగణంలో ఫోటోలు, వీడియోలు తీయకుండా పర్యవేక్షణ పెంచాలని, డ్రెస్ కోడ్ నిబంధనల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయంతో సేవలు అందించడంతో దర్శనాలు సజావుగా కొనసాగాయి



### ఈనెల 18న కరీంనగర్ జిల్లాలో

# కవిత పర్యటన

కరీంనగర్ (విజన్ ఆంధ్ర) జూన్ 14.
కరీంనగర్ నియోజకవర్గంలో జెండా పండుగ కార్యక్రమంతోపాటు ఈనెల 18వ తేదీన తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఎర్పాటు చేస్తునట్లు తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత గారు పాల్గోని వివిధ అంశాలను చర్చించడం జరుగుతుందని. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన తెలంగాణ ఉద్యమకారులతో, రాష్ట్ర సాధనలో పనిచేసిన మేధావులతో ఇలా కవులు, కళాకారులతో సమాలోచనలు చేసి భవిష్యత్ లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలోపాటు, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం అన్ని వర్గాల ప్రజలతో కలిపి ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చించడం జరుగుతుందని కరీంనగర్ తెలంగాణ రక్షణ సేన బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ తెలియజేశారు

### స్వగ్రామానికి చేరిన

# సయ్యద్ సలీం మృతదేహం



మల్యాల, జూన్ 14 (విజన్ ఆంధ్ర):
ఉపాధి కోసం దుబాయ్ వెళ్లి, అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన కొడిమ్యాల మండలం నమిలికొండ గ్రామానికి చెందిన సయ్యద్ సలీం మృతదేహం ఆదివారం స్వగ్రామానికి చేరుకుంది. సలీం అకాల మరణంతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. కన్నీటి వీడ్కోలు మధ్య నేడు ఆయన అంత్యక్రియలు జరిగాయి.?విషయం తెలుసుకున్న చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం నమిలికొండ గ్రామాన్ని సందర్శించారు. సయ్యద్ సలీం భౌతికకాయానికి ఆయన పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కష్టకాలంలో సలీం కుటుంబానికి బాసటగా నిలుస్తూ, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ. 20,000 (ఇరవై వేల రూపాయలు) తక్షణ ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... సలీం మరణం వారి కుటుంబానికి తీరని లోటని, వారిని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, భవిష్యత్తులో తెలంగాణ ప్రభుత్వం తరపున సలీం కుటుంబానికి రావలసిన అన్ని రకాల సహాయ సహకారాలు అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

------------

# “అమ్మో” చారిటబుల్ ట్రస్టులు..!

**సేవ పేరుతో దందా**

**సన్మానాల పేరుతో వసూళ్లు**

**నమ్మకంగా మోసం చేస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలంటున్న డివిజన్ ప్రజలు**




మెట్ పల్లి జూన్ 14 (విజన్ ఆంధ్ర):
సేవ పేరుతో దందాలు చేస్తున్నవారు రోజు రోజుకి పెరిగిపోతున్నారు. నిజంగా సామాజిక సేవ కంటే, వసూళ్లే వారి లక్ష్యంగా పలు స్వచ్ఛంద సేవా సంస్థలను స్థాపిస్తున్నారు. పలు సేవా సమితుల పేరుతో ఇబ్బడిముబ్బడిగా జనాలను దోచుకుంటున్నారు. నిస్సహాయంగా ఉన్న వారికి సహాయం చేస్తామని సమాజంలోని పలువురు పెద్దల వద్దకు వెళ్లి డబ్బులు తీసుకుని కొత్తరకం మోసాలకు తెర తీస్తున్నారు.కొందరు సన్మానాల పేరుతో డబ్బులు వసూలు చేస్తూ సేవ అనే పదానికి మాయని మచ్చ తెస్తున్నారు.మెట్ పల్లి డివిజన్ లో మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాలతో సహా అనేక ప్రాంతాల్లో లో సోషల్ సర్వీస్ పేరుతో దందా జోరుగా సాగుతోంది. విభిన్న రంగాలలో పనిచేసే పలువురిని తమ సేవా సమితి పేరుతో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆహ్వానిస్తూ, ఒక్కొక్కరి వద్ద నుండి3000 వేల నుంచి 5000 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు.ఇక ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే ను, స్థానిక మున్సిపల్ చైర్మెన్, కాన్సిలర్ లను, స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్ లను పిలిచి వారితో కలిసి ఫోటోలు దిగి, ఆ తర్వాత ఆ ఫోటోలను తిరిగి దందా కోసం ఉపయోగించుకుంటున్నారు. వివిధ సేవా సమితులు ఏర్పాటు చేసిన వారి బ్యాక్ గ్రౌండ్ చూస్తే వారంతా సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు. చిన్న చిన్న వృత్తులు చేసుకునే వారు.సేవా సమితి పేరుతో సమాజంలోని వ్యాపారవేత్తలను, రాజకీయ నాయకులను కలుస్తూ, నిజంగా సేవ చేయాలనే దృక్పథం ఉన్న వారి నుండి డబ్బులు వసూలు చేస్తూ కొంత మంది తమ పబ్బం గడుపుకుంటున్నారు. అంతేకాదు ఎవరికైనా సన్మానాలు చేయించుకోవాలని ఆలోచన ఉంటే వారి వద్ద నుండి దండిగానే డబ్బులు వసూలుచేసి దందా చేస్తున్నారు. ఇక వీరు నిర్వహించే సేవాసమితి లకు సంబంధించి ఎలాంటి రిజిస్ట్రేషన్లు కానీ రిజిస్టర్ లు కానీ పారదర్శకంగా ఉండవు.ఒక బ్యాంక్ ఎకౌంట్ కానీ, కనీసం ఐటీ రిటర్న్ దాఖలు చేయడం కానీ ఏది ఉండదు. నకిలీ రిసిప్ట్ బుక్ లు పెట్టి వారి స్వచ్ఛంద సేవా సంస్థకు డబ్బులు విరాళంగా ఇచ్చిన వారికి రిసిప్ట్ లుఇస్తున్నారు. కొంత మందికి ఆ రిసిప్ట్ లు కుడా ఇవ్వడం లేదు. ఇటువంటి స్వచ్ఛంద సంస్థల పైన, సేవా సమితుల పైన పోలీసుల నిఘా లేకపోవడంతో ఇలాంటి నకిలీ సేవా సంస్థలు ఇబ్బడిముబ్బడిగా పుట్టుకొస్తున్నాయి. చారిటి ల పేరుతొ నమ్మకంగా మోసం చేస్తున్న నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని, చారిటి ల పేరుతొ మోసం చేసే అనేక స్వచ్ఛంద సంస్థలు డివిజన్ వ్యాప్తంగా ఉన్నాయని, వాటిపైన కూడా దృష్టి సారించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు

------------

## రామకృష్ణ కాలనీ, మల్లాపూర్ లలో ఘనంగా “స్వచ్ఛ పాఠశాల”

కరీంనగర్ (విజన్ ఆంధ్ర) జూన్ 14



.తిమ్మాపూర్ మండలంలో మల్లాపూర్ , రామకృష్ణ కాలనీల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆదివారం రోజున స్థానిక బిజెపి శ్రేణులు “స్వచ్ఛ పాఠశాల” కార్యక్రమాన్ని ఘనంగా ,విజయ వంతంగా నిర్వహిం చారు. ఈకార్యక్రమానికి బీజేపీ తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగాహాజరయ్యారు.పాఠశాల ఆవరణలను శుభ్రం చేసే ఈ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని, స్వచ్ఛత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. రామకృష్ణ కాలనీ , మల్లాపూర్ పాఠశాలలలోని చెత్తాచెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను సుందరంగా స్థానిక బిజెపి శ్రేణులు శ్రమదానం చేయడం జరిగిందని తెలిపారు. ఇల్లుతో సమానంగా పాఠశాలను పరిశుభ్రంగా ఉన్నప్పుడే పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు.విద్యార్థులకు చిన్నతనం నుంచే పరిశుభ్రతపై అవగాహన కల్పించడం వల్ల వారు ఆరోగ్యకరమైన పౌరులుగా ఎదుగుతారని, విద్యాసంస్థల్లో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని, ప్రజలు , ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఇందులో భాగస్వామ్యం కావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

----------

## శంకరపట్నంలో వైభవంగా చిరుతల రామాయణం



కరీంనగర్ (విజన్ ఆంధ్ర) జూన్ 14.
శంకరపట్నం మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో గత నాలుగు రోజులుగా భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న ‘చిరుతల రామాయణ’ ప్రదర్శనలు నేటితో ముగిశాయి. ఈ కార్యక్రమ ముగింపు సందర్భంగా ఈరోజు శ్రీరామ పట్టాభిషేక మహోత్సవాన్ని అత్యంత కన్నులపండువగా నిర్వహించారు.పురాతన కళకు ప్రాణం పోస్తూ..లింగాపూర్ గ్రామానికి చెందిన స్థానిక కళాకారులు రామాయణంలోని వివిధ ఘట్టాలలో తమ అద్భుత నటనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ప్రతి ఒక్క కళాకారుడు తమతమ పాత్రల్లో లీనమై, జీవం పోస్తూ ప్రదర్శన ఇవ్వడం విశేషం. మరుగున పడిపోతున్న పురాతన, జానపద కళలను బతికించుకునేందుకు లింగాపూర్ గ్రామ కళాకారులు చేస్తున్న ఈ ప్రయత్నాన్ని పలువురు గ్రామస్తులు, భక్తులు ఎంతగానో అభినందించారు.ఈ అద్భుత ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమం ప్రముఖ గురువులు, మహారాజశ్రీ అలివేలు సమ్మిరెడ్డి గ పర్యవేక్షణలో, ఆద్వర్యంలో అత్యంత క్రమశిక్షణతో నిర్వహించబడింది. అలాగే, ఈ కార్యక్రమ విజయవంతానికి లికోడూరు తిరుపతి ప్రత్యేక పర్యవేక్షకులుగా వ్యవహరించారు.ఈ ప్రదర్శనలో కేవలం లింగాపూర్ గ్రామ కళాకారులే కాకుండా, పరిసర వివిధ గ్రామాల నుండి వచ్చిన ఉత్తమ కళాకారులు కూడా పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని తరించి, కళాకారులను ఘనంగా సత్కరించారు.